ఆనందోత్సాహాలతో భోగి పండుగ

భోగి పర్వదినాన్ని ఆదివారం ఎల్‌బీనగర్, దిల్‌సుఖ్‌నగర్ మలక్‌పేట, సైదాబాద్ పరిసరాలు, మీర్‌పేట్, బడంగ్‌పేట్ కార్పొరేషన్ల పరిధి, అబ్దుల్లాపూర్‌మెట్ మండల, పెద్దఅంబర్‌పేట్ హయత్‌నగర్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. తమ నివాస గృహాల ఎదుట భోగి మంటలు వేశారు. చిన్నారులకు భోగి పళ్లు పోశారు. ఇళ్లలో కలగూరతోపాటు పిండి వంటలు చేసుకుని కుటుంబ సభ్యులు, బంధువులు కలిసి ఆరగించారు. ఇక అనేక మంది రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువకులు కోడి పందేలు వీక్షించేందుకుగాను ఏపీలోని పలు ప్రాంతాలకు తరలివెళ్లారు. మహిళలు ఇంటి ముందర కళ్లాపిచల్లి అందమైన రంగవల్లులను పరిచారు. అందులో గొబ్బెమ్మలతో పాటు నవధాన్యాలను పోశారు. మహిళలు ఘుమఘుమలాడే పిండి వంటలతో బిజీగా ఉంటే, పిల్లలు గాలి పటాలు ఎగురవేస్తూ సందడి చేశారు.

- ఎల్బీనగర్, దిల్‌సుఖ్‌నగర్ జోన్ బృందం, ఆంధ్రజ్యోతి




సరూర్‌నగర్ హుడా కాంప్లెక్స్‌లో ముగ్గులు వేస్తున్న యువతులు, భోగి మంటల వద్ద కాలనీవాసులు



హయత్‌నగర్‌లో భోగి మంటలు




ముసరాంబాగ్ దేవకి అపార్ట్‌మెంట్స్‌లో భోగి సంబురాల్లో చిన్నారులు, ముగ్గులు వేస్తు సందడిగా యువతులు



శుభాకాంక్షలు తెలుపుతూ వేసిన ముగ్గు



మీర్‌పేట్‌లో భోగి మంటల వద్ద కార్పొరేటర్ మాధవీ ఈశ్వర్‌గౌడ్



నిర్మానుష్యం

నగర ప్రజలు సొంతూళ్లకు వెళ్లడంతో నిర్మానుష్యంగా మారిన దిల్‌సుఖ్‌నగర్ రోడ్డు



యాదవ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఎల్‌సీ దయానంద్ గుప్త, కార్పొరేటర్ పవన్‌కుమార్ తదితరులు

యాదవ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

కొత్తపేట, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): కొత్తపేట మారుతీనగర్‌లో ఆదివారం యాదవ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎంఎల్‌సీ దయానంద్‌గుప్త, కార్పొరేటర్ పవన్‌కుమార్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లింగాల నాగేశ్వర్‌రావు, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షులు లింగాల రాహుల్ గౌడ్, యాదవ సంఘం నాయకులు శ్రీనివాస్‌యాదవ్, కృష్ణ యాదవ్, గోపాల్ యాదవ్, సురేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



మల్లన్న స్వామి కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

కనులపండువగా కరణ్‌బాగ్ మల్లన్న కల్యాణోత్సవం

సైదాబాద్, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): భాగ్యనగరంలోనే ప్రసిద్ధిగాంచిన 400 సంవత్సరాల పురాతనమైన సైదాబాద్ కరణ్‌బాగ్‌లోని మల్లికార్జునస్వామి దేవాలయ మల్లన్నస్వామి కల్యాణోత్సవం ఆదివారం కనులపండువగా జరిగింది. ఈ ఉత్సవాలకు ఆలయాన్ని ప్రత్యేకంగా తీర్చిదిద్దారు. శ్రీ బలిజమేడదేవి, గొల్ల కేతమ్మ సమేత మల్లన్న స్వామి కల్యాణం తిలకించేందుకు నగరంలోని పలు ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ స్వర్ణలతారెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు లింగాల హరిగౌడ్, బీఆర్‌ఎస్ నేతలు మడిగల విజయభాస్కర్‌రెడ్డి, నందు, ఆలయ ఈఓ వీఎస్‌వీ సత్యనారాయణ పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే బలాల, స్వర్ణలతారెడ్డి

ముగ్గులతోనే సంక్రాంతికి ప్రత్యేక గుర్తింపు : బలాల

సైదాబాద్, జనవరి 14(ఆంధ్రజ్యోతి): సంక్రాంతి సందర్భంగా మహిళలు తమ లోగిళ్లలో వేసే అందమైన ముగ్గులతోనే పండుగకు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. గాంధీనగర్‌లో యువజన సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించగా, స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బలాల, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి ముఖ్యఅతిథులుగా పాల్గొని విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు పగిల్ల శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మణ్‌ఠాకూర్, నందు, బస్తీ ప్రతినిధులు పాల్గొన్నారు.



రాహుల్ యాత్ర విజయవంతం కావాలని కోరుతూ రుద్రాభిషేకం చేస్తున్న మేయర్ పారిజాతారెడ్డి దంపతులు, కాంగ్రెస్ నేతలు

దేశ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాహుల్ యాత్ర

బడంగ్‌పేట్ మేయర్ పారిజాతారెడ్డి

సరూర్‌నగర్, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): దేశ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా, అన్ని వర్గాలకు సమన్యాయమే ధ్యేయంగా ఏఐసీసీ నేత రాహుల్‌గాంధీ భారత్ జోడో న్యాయ్‌యాత్ర చేపట్టారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాతానర్సింహారెడ్డి అన్నారు. సదరు యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ ఆదివారం బడంగ్‌పేట్‌లోని కాశీబుగ్గ శివాలయంలో పార్టీ కార్పొరేటర్లు, నేతలతో కలిసి ఆమె రుద్రాభిషేకం చేశారు. అనంతరం ఆలయంలో 1116 కొబ్బరికాయలు కొట్టారు. పారిజాతారెడ్డి మాట్లాడుతూ గతేడాది నిర్వహించిన భారత్ జోడో యాత్ర దిగ్విజయంగా ముగిసిందని, ఆదివారం మణిపూర్ నుంచి ప్రారంభించిన న్యాయ్ యాత్ర సైతం అదే స్థాయిలో విజయవంతమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో వచ్చినట్టుగానే దేశంలోనూ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, రాహుల్ యాత్రతో ఆ మార్పు రావడం ఖాయమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, గజ్జెల రాంచందర్, కాంగ్రెస్ నాయకులు బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి, నవారు మల్లారెడ్డి, గట్టు బాలకృష్ణ, కొవ్వూరు రాకేశ్, సామ భాస్కర్‌రెడ్డి, దాసరి కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ గోదా రంగనాయకస్వామి కల్యాణం

ధనుర్మాసంను పురస్కరించుకొని శ్రీ గోదా రంగనాయకస్వామి కల్యాణ మహోత్సవంను వివిధ ఆలయాల్లో భక్తిశ్రద్ధలతో కనులపండువగా నిర్వహించారు. చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్‌లోని శ్రీ హనుమాన్ దేవస్థానంలో, సైదాబాద్ కాలనీ రామాలయంలో, కొత్తపేట ఆలయాల్లో, స్నేహపురి శ్రీ గోదా సమేత పద్మావతీ వెంకటేశ్వర స్వామి ఆలయం, తొర్రూర్‌లోని శ్రీ గోదా రంగనాథస్వామి ఆలయం, తట్టిఅన్నారం హనుమాన్‌నగర్ కాలనీలో శాలివాహననగర్ కాలనీలోని శ్రీప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముసారాంబాగ్ ఆండాళ్ నిలయంలో ఆదిశేషుని అలంకరణలో తీర్చిదిద్దిన శ్రీరంగనాథస్వామి, గోదా అమ్మవారి కల్యాణ వేడుకలు కనులపండువగా జరిగాయి.

- దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్ జోన్ బృందం, ఆంధ్రజ్యోతి



హనుమాన్ దేవస్థానంలో నిర్వహించిన శ్రీ గోదా రంగనాయక స్వామి కల్యాణంలో భక్తులు



స్నేహపురి శ్రీ వెంకటేశ్వర ఆలయంలో శ్రీగోదా రంగనాథుల కల్యాణ మహోత్సవ దృశ్యం



కర్మన్‌ఘాట్‌లోని శ్రీ హనుమాన్ దేవస్థానంలో నిర్వహించిన శ్రీ గోదా రంగ నాయకస్వామి కల్యాణంలో ఆలయ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, ధర్మకర్తలు



కవాడిపల్లిలో గోదా కల్యాణంలో గోదా రంగనాథస్వామివారు



శాలివాహననగర్ కాలనీలో శ్రీగోదారంగనాథస్వామి కల్యాణానంతరం ఊరేగింపులో కమిటీ కార్యదర్శి శ్రీనివాసయాదవ్, తదితరులు



ముసరాంబాగ్ ఆండాళ్ నిలయంలో ఆదిశేషుని అలంకరణలో శ్రీరంగనాథస్వామి, గోదా అమ్మవారు



తొర్రూర్‌లో గోదా రంగనాథస్వామి కల్యాణ వేడుకలు



హనుమాన్‌నగర్‌లో గోదా కల్యాణంలో భక్తులు

ప్రణాళికాబద్ధంగా నియోజకవర్గ అభివృద్ధి

మన్సూరాబాద్, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. కాలనీవాసుల వినతి మేరకు హయత్ నగర్ డివిజన్‌లోని ఆటోసాయినగర్ కాలనీలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఆయా సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అంతేకాకుండా కాలనీల్లో మిగిలిపోయిన వీధుల్లో సీసీ రోడ్లు నిర్మించాలని కోరారు. దీనికి స్పందించిన సుధీర్‌రెడ్డి ఎక్కడెక్కడ రోడ్లు వేయలేదో గుర్తించి, అన్ని వీధుల్లో తప్పకుండా రోడ్లను నిర్మిస్తామన్నారు. ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. నియోజకవర్గాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, గుత్తా లక్ష్మారెడ్డి, శ్రీకాంత్ పాల్గొన్నారు.



కాలనీవాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



ఆలయ శుద్ధి అనంతరం రంగులు వేస్తున్న కార్పొరేటర్ నర్సింహారెడ్డి

శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయాన్ని శుద్ధి చేసిన కార్పొరేటర్

మన్సూరాబాద్, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): అయోధ్యలో రామాలయం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధాని నరేంద్రమోదీ ఇచ్చిన పిలుపు మేరకు మన్సూరాబాద్ చౌరస్తాలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయాన్ని జీహెచ్‌ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి శనివారం శుద్ధి చేశారు. అంతేకాకుండా ఆలయంలో నీటి పైపులైన్ వ్యవస్థ ఏర్పాటుకు రూ.15వేలను విరాళంగా నర్సింహారెడ్డి అందజేశారు. కార్యక్రమంలో నాంపల్లి శంకరయ్య, పాతూరి రాజేందర్‌గౌడ్, కొప్పుల ఉపేందర్‌రెడ్డి, పాతూరి రమేష్‌గౌడ్, కదారి బాబుయాదవ్, పాతూరి శ్రీధర్‌గౌడ్, బాల్‌రాజ్ పాల్గొన్నారు.



కైట్ ఫెస్టివల్‌లో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు లింగాల హరిగౌడ్ తదితరులు

ఏపీఏయూ కాలనీలో కైట్ ఫెస్టివల్

సంతోష్‌నగర్, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగ పురస్కరించుకుని ఏపీఏయూ కాలనీలో కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కైట్ ఫెస్టివల్ నిర్వహించారు. చిన్నా పెద్దలు పతంగులు ఎగురవేసి సంబరాలు చేసుకున్నారు. ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లింగాల హరిగౌడ్ పాల్గొని పంతంగులు ఎగురవేశారు.

ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మడిగల విజయభాస్కర్ రెడ్డి, రమేష్ రాజు, రాపోలు ఉమేష్, దివాకర్, సుధాకర్, శ్రీధర్, శ్రీను, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు